డీఎస్సీ ప్రత్యేకం
పీఐఈ

# ఆకృతీకరణం.. సంకేతీకరణం

## DUNN వర్గీకరణ

- ఇది 12 రకాలు
- ప్రతిభావంతులు
- బోధింపు సామర్థ్యం కలిగిన బుద్ధి మాంద్యులు
- శిక్షణ లేదా తర్ఫీదును పొందగలిగే బుద్ధి మాంద్యులు
- మానసిక సంయోజనం లోపించినవారు
- భావోద్వేగ స్థిరత్వం కోల్పోయినవారు
- దీర్ఘకాలిక అనారోగ్యం
- పాక్షిక దృష్టి వైకల్యం
- దృష్టి వైకల్యం
- పాక్షిక శ్రవణ వైకల్యం
- శ్రవణ వైకల్యం
- చలన వైకల్యం
- అభ్యసన వైకల్యం

**సమ్మిళిత విద్య**

- Inclusion అంటే చేర్చడం లేదా జత పరచడం లేదా కలపడం అని అర్థం.
- సమూహతత్వంపై ఆధారపడిన విద్య.
- సమ్మిళిత విద్య పరిధి
  ZRP-Zero rejection policy అంటే విద్యా పరిధి నుంచి ఎవరిని వదిలిపెట్టరాదు.
- మార్జినలైజేషన్ సమూహం సామాజిక, సాంస్కృతిక, కార్యకలాపాల్లో పాల్గొనకుండా లేదా పాక్షికంగా కూడా పాల్గొనకుండా సమాజానికి దూరంగా కొనసాగేవారు. ఉదా: కొంత కాలం క్రితం ఎస్సీ, ఎస్టీ ప్రస్తుతం భిన్న, లింగ వర్గీయులు, లింగ మార్పిడి శస్త్ర చికిత్స.
- Plus Curriculum ఇది CWSN పిల్లలకు దీనిలో రెండు అంశాలు ఉంటాయి.
  1. సాధారణ పిల్లలు అభ్యసించే విద్య
  2. వీటి అధ్యయనం కోసం ప్రత్యేక విద్యా కార్యక్రమాలు
- 1992లో చైనాలోని బీజింగ్‌లో జరిగిన ఆసియా-పసిఫిక్ దేశాల సమావేశాలను అనుసరించి 1993 నుంచి 2002 వరకు దివ్యాంగుల దశాబ్దం అని ప్రకటించారు.
- 2002లో జపాన్‌లో జరిగిన 'బైవాకో మిలీనియం కార్యాచరణ చట్రాన్ని అనుసరించి 2003 నుంచి 2012ను పొడిగించిన దివ్యాంగుల దశాబ్దం అని పేర్కొంటారు.
- ప్రత్యేక విద్యార్థులకు బోధించే ప్రత్యేక టీచర్‌ను రిసోర్స్ టీచర్ అని, శిక్షణ ఇచ్చే గదిని రిసోర్స్ రూమ్/వనరుల గది అని అంటారు.

**సమ్మిళిత ఉపగమం**

- బత్లీభాయ్ సమ్మిళిత ఉపగమం ప్రవేశపెట్టారు.

1. **వనరుల ఉపగమం:** అంటే ఒక సాధారణ ఉపాధ్యాయుడితోపాటు రిసోర్స్ టీచర్ కూడా ఉంటారు. ఒక రిసోర్స్ టీచర్ 8 నుంచి 10 మంది CWSN పిల్లలను చూసుకోగలరు.
2. **రేఖీయ ఉపగమం:** అంటే ఒక రిసోర్స్ టీచర్ 8 కి.మీ పరిధిలో గల పాఠశాలలను అన్నింటిని సందర్శించి ప్రత్యేక శిక్షణను ఇస్తారు.
3. **క్లస్టర్ ఉపగమం:** అంటే ఒక క్లస్టర్ ప్రాంతంలో ఉన్న సాధారణ ఉపాధ్యాయులు అందరికి 42 రోజులు ప్రత్యేక శిక్షణను ఇస్తారు. దీన్ని గతంలో క్రాష్ ప్రోగ్రామ్ అని పిలిచేవారు.

- ఇది యూనివర్సలైజేషన్ అనే సూత్రంపై ఆధారపడింది.



- దీన్నే ద్వంద్వ బోధన నమూనా అంటారు.
  IEP - Individual Education Programme
  (వ్యక్తిగత/వైయక్తిక విద్యా పథకం)
- అంటే ఒక్కొక్క విద్యార్థికి రూపొందించేది. దీనిలో మూడు దశలు ఉంటాయి. సూచన దశ, నిర్ధారణ దశ, బోధన దశ.

1. **ప్రతిభావంతులు:** IQ 130 ఆపైన కలిగినవారు.

**సమ్మిళిత విద్యా కార్యక్రమం:** ఎ. గుర్తింపు/ఎంపిక- పరీక్షా పద్ధతి, పరిశీలన పద్ధతి ద్వారా ఎంపిక చేస్తారు. బి. త్వరణం/త్వరితం/ఉచ్ఛగతి- వీరికి వేగవంతంగా బోధించడానికి రూపొందించే విద్యా ప్రణాళిక.
సి. వేర్పాటు/పృథఃక్కరణం- ప్రత్యేక గదిలో శిక్షణను నిర్వహించడం.
డి. సంవృద్ధిమత్వం- ప్రేరణ కోసం అందరిని కలిపి కొనసాగించటానికి ప్రతిభావంతులు అదనపు అనుభవాలను పొందుతారు.

**2. బుద్ధిమాంద్యత (మానసిక వైకల్యం)**

- ఇది రోగం కాదు. మానసిక స్థితి.
- ప్రజ్ఞా పని తీరులోని అపసామాన్యత వల్ల కొందరిలో సాంఘిక సర్దుబాటులు లేదా అభ్యసనలో లేదా పరిపక్వతలో ఏర్పడే వైకల్యం.
- PWD Act-1995ను అనుసరించి ఒక వ్యక్తి మానసిక ఎదుగుదలను స్తంభింపజేసి వయస్సుకు తగిన తెలివిలేని లక్షణాన్ని ప్రదర్శించడం.

**MR రకాలు, కారణాలు**

ఎ. డౌన్ సిండ్రోమ్ అంటే 21వ జత జన్యువుల్లో అసాధారణ మూడు క్రోమోజోమ్‌లు ఉండటం. దీన్నే T21 లేదా మంగోలిజం అంటారు. చిన్న కాళ్లు, చిన్ని చేతులు, ముక్కు కుచించుకొని ఉంటాయి.
బి. ఫినైల్ క్విటోన్యూరియా అంటే ఫినైల్ ఎలనీన్ అనే ఎమినో ఆమ్ల లోపం (సరిగా మాట్లాడకపోవడం/నడవకపోవడం..)
సి. క్రెటినిజం అంటే థైరాయిడ్ గ్రంథి అభివృద్ధి చెందకపోవడం లేదా పాడవడం.
డి. క్రేనియల్ అనమోలిస్ అంటే కపాల నిర్మాణం ఆధారంగా చిన్న తల ఉంటే మైక్రో సెఫలీ, పెద్ద తల ఉంటే మ్యాక్రో సెఫలీ
- మస్తిష్క మేరు ద్రావణం అధికమైతే హైడ్రో సెఫలస్. ఈ ద్రావణం గడ్డకడితే 'మెనింజైటిస్'.

ఇ. పునర్బలనం- ఒక విషయం అభ్యసిస్తున్నప్పుడు కాని, అభ్యసించినది ప్రదర్శిస్తున్నప్పుడు కానీ శిక్షణా నిపుణులు అందించే ప్రోత్సాహకాలు. పునర్బలనం మూడు రకాలు. అవి.. ప్రాథమిక/ సహజ పునర్బలనం- ఆహారం, నీరు, నిద్ర. గౌణ/ద్వితీయ పునర్బలనం- సహజమైన వాటిలో జత చేయబడినది. అంటే బహుమతులు/ధనం, మార్కులు మొదలైనవి. సాంఘిక పునర్బలనం- సాంఘిక పునర్బలనం అంటే ఉద్వేగాలపై ప్రభావం, చిరునవ్వు, పొగడ్త, భుజం తట్టడం మొదలైనవి. అత్యధిక బుద్ధి మాంద్యులకు కేవలం సహజ పునర్బలనం మాత్రమే.

## ప్రవర్తనా సమస్యలు

- Temper Tantrum అంటే కిందపడి దొర్లడం. తీవ్రంగా ఏడ్వటం.
- Hyper Activity / అతి క్రియాశీలత అంటే తొందరపాటుతనం, లేదా కొద్దిసేపు కూడా ఎక్కడ కదలకుండా కూర్చోకపోవడం. ఇది బుద్ధిమాంద్యుల ప్రవర్తన.
- వింతైన ప్రవర్తన అంటే తనలో తానే నవ్వుకోవడం, ఏడ్వడం, చెత్తను పోగు చేసుకోవడం.

**ప్రవర్తనను సరిదిద్దుట/పునర్బలనం అందించే పద్ధతులు**

- **ఆకృతీకరణం:** ఒక లక్ష్యం దిశగా వీరి ప్రవర్తనలను కొనసాగించడం
- **గొలుసు విధానం:** ఎంఆర్ సంక్లిష్ట కృత్యాలను చేయలేకపోతున్నప్పుడు వినియోగించే విధానం. ఇది ఆరోహణ, అవరోహణ గొలుసు అని రెండు రకాలు.
- **సంకేతీకరణం:** నూతన అంశాలను బోధించడంలో వినియోగించేది.

**ఉదా:** వస్తువుల సాయంతో అక్షరాలను నేర్పడం

- **ప్రేరణ:** తక్షణమే కృత్యాలను చేయడానికి వినియోగించే విధానం.
- **క్రమీణ అస్థిత్వం:** సాయాన్ని పెంచి తగ్గించడాన్ని క్రమీణ అస్థిత్వం అంటారు. కృత్యాలను చేయలేకపోతున్నప్పుడు ప్రేరణ, సాంకేతికరణను కలిపి వినియోగించడం. అంటే సాయాన్ని పెంచి తగ్గించడం.
- **పరిసర మార్పులు:** అభ్యసనంలో మార్పు కోసం
- **అనుకరణ:** ఇది వీరికి సహజంగా ఉండదు. నిదానంగా పెంపొందించాలి.
- **సాధారణీకరణ:** బుద్ధిమాంద్యుల మంచి ప్రవర్తన ఇతర అన్ని విషయాల బోధనలో వినియోగించడం.
- **విచక్షణ:** బుద్ధిమాంద్యుల అసాధారణ ప్రవర్తనను శిక్షించి మంచి ప్రవర్తనను ప్రోత్సహించటం.

**3. దృష్టి వైకల్యం/అంధత్వం**

- వీరికి ప్రత్యక్ష లోపం ఉంటుంది.
- దృష్టి స్పష్టత ఆధారంగా- 20/200 అడుగులు లేదా 6/60 మీ. లేదా అంతకంటే తక్కువ దూరంలో చూడలేకపోతే అంధులు.
- దీన్ని Snellen chart / AIMS chart సాయంతో అంచనా వేస్తారు.
- అనేక భిన్నాల్లో ముఖ్యమైనవి 7 భిన్నాలు. అవి... 6/60, 6/36, 6/24, 6/18, 6/12, 6/9, 6/6
- 6/6 - మంచి కళ్ల స్పష్టత- బెస్ట్ విజన్
- వ్యక్తికి, చార్ట్‌కు మధ్య దూరం 6 మీ.
- మొదట చూపించే అక్షరం 6/6 (3.4 ఇంచులు)
- దృష్టికోణ పరిధి- సాధారణ మానవులకు $180^0$ అంధులు $20^0$/ అంతకంటే తక్కువ.

## పాక్షిక అంధత్వం

- వీటి గురించి 'కెర్బే' వివరించారు. ఇవి మూడు రకాలు.
- **వక్రీభవన దోషాలు:** హ్రస్వ దృష్టి-పుటాకార కటకం, దీర్ఘదృష్టి-కుంభాకార కటకం.
- కండరాల సమన్వయంలోని లోపం: రేచీకటి, మెల్లకన్ను, మసక కన్ను మొదలైనవి.
- అల్బెనిజం- దీన్నే వర్ణ అంధత్వం అంటారు.
- హ్రస్వ దృష్టి- దగ్గరివి కనిపిస్తాయి. దూరపు వస్తువులు కనిపించవు.
- దీర్ఘదృష్టి- దూరంలో ఉన్న వస్తువులు కనిపిస్తాయి. దగ్గరి వస్తువులు కనిపించవు.

## అంధులకు ఇచ్చే శిక్షణ

- మూర్తత్వం- మూర్త అనుభవాలను కలిగించడం
- ఏకీకృత బోధన- వస్తువులు వాటి ప్రాధాన్యతను కలిపి బోధించడం.
- విహారయాత్రలు- మానసిక ఉల్లాసం కోసం
- రికార్డింగ్ సదుపాయాలు- ఆడియో సీడీలను అందించాలి.
- బ్రెయిలీ లిపిలో శిక్షణ/ఆరు చుక్కల పద్ధతి.
- పాక్షిక అంధులకు-20/200
- శాశ్వత అంధులకు- 2/200లో శిక్షణ ఇవ్వాలి.
- అతి సంరక్షణ చేపట్టరాదు
- ఉపదేశం- చలనశక్తి
- స్పర్శ ద్వారా, ధ్వనుల ద్వారా వికాసాన్ని పెంపొందించుకుంటారు.

**4. శ్రవణ వైకల్యం/బధిరులు**

- చెవి శరీర సమతాస్థితిని కాపాడే జ్ఞానేంద్రియం. వీరు భాషను ఆర్జించటంలో వెనుకబడి ఉంటారు.

## బధిరుల వర్గీకరణ...

- లోపం ఉన్న చెవి - ఒక చెవికి సమస్య ఉంటే ఏకపార్శ్వ, రెండు చెవులకు సమస్య ఉంటే ద్విపార్శ్వ.
- చెవిలో ఉన్న లోపం- చెవి మూడు భాగాలు. అవి.. బాహ్య చెవి, మధ్య చెవి, లోపలి చెవి.
- బాహ్య చెవి మృదులాస్థి అనే మెత్తని ఎముకతో నిర్మాణం, దొప్ప ఆకృతి, చివరి భాగం కర్ణభేరికి అనుసంధానించి ఉంటుంది.
- మధ్య చెవి ప్రారంభ భాగం కర్ణభేరి. దీనితో చిన్న ఎముకల గొలుసు ఉంటుంది. Stapes (కర్ణాంతరాస్థి) అత్యంత చిన్న ఎముక.
- ఈ భాగానికి రెండు దవడలపైన సమానమైన పీడనం నియంత్రించే U-Statious tube అమరిక ఉంటుంది.
- లోపలి చెవి- నేరుగా మెదడుకు అనుసంధానించి ఉంటుంది. వినికిడిలో ప్రధాన పాత్ర.
- బాహ్య, మధ్య చెవిలో లోపం ఉంటే వాహక సంబంధ వినికిడి లోపం. దీన్ని వైద్యులు సవరించగలుగుతారు. ఈ స్థితిని వ్యతిరిక్త వినికిడి అని అంటారు.
- లోపలి చెవిలో లోపం ఉంటే దాన్ని ఇంద్రియ నాడీ/ప్రేరణ నాడీ/శ్రవణ నాడీ లోపం అని అంటారు. దీన్ని వైద్యులు సవరించలేరు. దీన్నే అపరివర్తన వినికిడి అని అంటారు.
- మూడు చెవుల్లోను లోపం ఉంటే మిశ్రమ వినికిడి.
- బధిరులను గుర్తించటానికి శ్రవణమానిని ఉపయోగిస్తారు.
- ఐదు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలను గుర్తించటానికి తల్లిదండ్రుల వద్ద నుంచి సమాచారాన్ని సేకరిస్తారు. దీన్ని అధిక సంఖ్య సంక్షిప్త రిజిస్టర్ అని అంటారు.
- ఆడియో మీటర్‌లో 0 నుంచి 25 డెసిబుల్స్‌ను స్థిరంగా ఉంచి 250 HZ నుంచి 8000 HZ వరకు పౌనఃపున్యాన్ని వినియోగిస్తారు.
- సాధారణ మానవులు 20 HZ నుంచి 20,000 HZ ధ్వనులను వినగలుగుతారు.

## బధిరులకు శిక్షణ

- శాశ్వత బధిరులకు పెదాలతో పఠనం లేదా లిప్ రీడింగ్/ ఓష్ఠ్య పఠనం, సంజ్ఞా భాష దీన్ని ISL(Indian sign language) అని అంటారు.
- చేతి వేళ్ల స్పెల్లింగ్స్ ద్వారా అందించవచ్చు. దీన్ని 'షాదర్ లిపి' అంటారు.
- ఈ అన్ని పద్ధతులు కలిపి వినియోగించడాన్ని 'బహువిధ సందేశ వ్యవస్థ' అంటారు.
- పాక్షిక బధిరులు: వీరికి శ్రవణ పరికరాన్ని అందిస్తారు. దీనిలో మైక్రోఫోన్, రిసీవర్, ఆంప్లిఫైర్ వంటి భాగాలు ఉంటాయి. వీరికి శ్రవణ, భాషా శిక్షణను ఇస్తారు. దీన్నే 'ఆడిటరీ వెర్బల్ థెరపీ' అని అంటారు.

దుర్గాప్రసాద్
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్



### విద్య, ఉద్యోగ సమాచారం

**సీడీఎస్ఈ-2024**

కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీడీఎస్ఈ)-2024 నోటిఫికేషన్‌ను యూపీఎస్సీ విడుదల చేసింది.

- మొత్తం ఖాళీలు: 459
- పోస్టులు: ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లో ఉన్నత ఉద్యోగాలు
- అర్హతలు: డిగ్రీ, బీఈ/బీటెక్ ఉత్తీర్ణత లేదా ఫైనల్ ఇయర్ పరీక్షలు రాసినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు అయి ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 4
- వెబ్‌సైట్: https://upsc.gov.in

**జేఎన్ పోర్ట్‌లో...**

జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీలో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 5
- పోస్టులు: మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్, హిందీ టైపిస్ట్ కమ్ ట్రాన్స్‌లేటర్
- ఎంపిక: వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- పూర్తి వివరాల కోసం
- వెబ్‌సైట్: www.jnport.gov.in

**ఐఐటీలో..**

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 12
- పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్, స్టూడెంట్ కౌన్సెలర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 14
- వెబ్‌సైట్: https://iitb.ac.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: తెలుగు, పోటీపరీక్షల ప్రత్యేకం : కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# 'భారత రాజ్యాంగ పరిషత్ న్యాయవాదుల స్వర్గం' అని అన్నవారు?



గ్రూప్స్ ప్రత్యేకం
జనరల్ స్టడీస్

**101. సాధారణంగా మున్సిపాలిటీ సరఫరా చేసే నీరు, స్విమ్మింగ్‌పూల్ నీటిని క్రిమిరహితం చేయడానికి వాడే వాయువు?**
1. ఫ్లోరిన్ 2. క్లోరిన్
3. బ్రోమిన్ 4. అయోడిన్

**102. కింది వాటిలో సరికాని జత ఏది?**
1. ట్రై అయడో మీథేన్ (అయడోఫాం) - యాంటీ సెప్టిక్‌గా ఉపయోగపడుతుంది
2. ట్రైక్లోరో మీథేన్ (క్లోరోఫాం)- మత్తు మందు
3. ట్రై బ్రోమో ఈథైన్- గోడౌన్లలో కీటకనాశనిగా వాడతారు
4. వినైల్ క్లోరైడ్-రబ్బర్ తయారీ

**103. ఆమ్ల వర్షానికి కారణమయ్యే ప్రధాన ఆక్సైడ్‌లు ఏవి?**
ఎ) కార్బన్ ఆక్సైడ్‌లు
బి) సల్ఫర్ ఆక్సైడ్‌లు
సి) నైట్రోజన్ ఆక్సైడ్‌లు
1. బి, సి 2. ఎ, బి
3. ఎ, సి 4. పైవన్నీ

**104. శరీరంలో రక్తం గడ్డకట్టిన భాగాలను గుర్తించడానికి ఉపయోగపడే ఐసోటోప్ ఏది?**
1. సోడియం-23 2. సోడియం-24
3. కార్బన్ -14 4. అయోడిన్ -131

**105. కింది వాటిలో ఉత్పతనం (ఘన స్థితి నుంచి ద్రవంగా మారకుండా నేరుగా వాయు స్థితిలోకి మారడం) చెందే గుణం లేని పదార్థం ఏది?**
1. టేబుల్ సాల్ట్
2. కర్పూరం (కాంఫర్)
3. డ్రై ఐస్ 4. అయోడిన్

**106. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 'పెన్సిలిన్' అనే సూక్ష్మజీవి నాశనిని ఏ శిలీంద్రం నుంచి సంగ్రహించాడు?**
1. పెన్సీలియం నోటేటమ్
2. పెన్సీలియం క్రైసోజీనం
3. పెన్సీలియం ఆల్బుకాన్స్
4. పెన్సీలియం

**107. కింది వాటిలో సరైన వాక్యాలేవి?**
ఎ) పుట్టగొడుగుల విత్తనాలను 'స్పాన్' అంటారు
బి) పుట్టగొడుగుల్లో ఫ్యాట్స్, కార్బోహైడ్రేట్స్ తక్కువగా.. ప్రొటీన్లు, మినరల్స్, విటమిన్‌లు అధికంగా ఉండటం వల్ల డయాబెటిస్ రోగులు తినవచ్చు
సి) 'అమనీటా' అనేది విషపూరిత పుట్టగొడుగు ప్రజాతి పేరు
1. ఎ, బి 2. బి, సి
3. ఎ, సి 4. ఎ, బి, సి

**108. మానవ శరీరంలోని ఏ అవయవం దెబ్బతినడం వల్ల 'ఎన్‌సెఫలైటిస్' వ్యాధి వస్తుంది?**
1. గుండె 2. మూత్రపిండాలు
3. మెదడు 4. కాలేయం

**109. వనస్పతితో కాకుండా నూనెతో వంట చేసుకోవాలని చాలా మంది డాక్టర్లు సూచిస్తారు, ఎందుకు?**
1. నూనెలో సంతృప్త కొవ్వులుంటాయి
2. కొవ్వులో అసంతృప్త కొవ్వులుంటాయి
3. నూనెతో సులువుగా వంట చేసుకోవచ్చు
4. నూనె చాలా చవక

**110. జత పరచండి.**

| జాబితా -1 | జాబితా -2 |
|---|---|
| ఎ) లిథోఫైట్స్ | i) నీడలో పెరిగే మొక్కలు |
| బి) హాలోఫైట్స్ | ii) ఇసుకలో పెరిగే మొక్కలు |
| సి) ఆక్సిలోఫైట్స్ | iii) రాళ్లపై పెరిగే మొక్కలు |
| డి) సామోఫైట్స్ | iv) క్షారం/ లవణ మొక్కలు |
| | v) ఆమ్ల మొక్కలు |

1) ఎ-i, బి-ii, సి-iii, డి-iv
2) ఎ-iii, బి-iv, సి-v, డి-ii
3) ఎ-v, బి-iv, సి-iii, డి-ii
4) ఎ-iii , బి-iv, సి-ii, డి-v

**111. ఎముకల పెరుగుదలపై ప్రభావం చూపే హార్మోన్ ఏది?**
1) థైరోట్రోఫిన్ 2) సోమాట్రోఫిన్
3) ల్యూటినైజింగ్ 4) టెస్టోస్టిరాన్

**112. వరి, జనుము పంటలను ఒకదాని తర్వాత మరొకటి పండించటం ద్వారా నేల సారవంతం అవుతుంది. దీనికి తోడ్పడే మూలకం ఏది?**
1. కాల్షియం 2. భాస్వరం
3. నత్రజని 4. పొటాషియం

**113. 'హైడ్రోఫోనిక్స్' అంటే ఏమిటి?**
1. వాతావరణం, నీరు అవసరం లేకుండా మొక్కలు పెంచే పద్ధతి
2. తడి గాలిని పంపించి మొక్కలు పెంచే పద్ధతి
3. మృత్తిక అవసరం లేకుండా మొక్కలను పెంచే పద్ధతి
4. ఏదీకాదు

**114. జతపరచండి.**

| మొక్క భాగం | ఉపయోగపడే భాగం |
|---|---|
| i) సాఫ్రాన్ | ఎ) పరిచ్ఛేదం |
| ii) లవంగాలు | బి) ఎండిన విప్పారని మొగ్గ |
| iii) క్వీన్ ఆఫ్ స్పైసెస్ | సి) కీలాగ్రం |
| iv) కాఫీ | డి) ఫలం |

1) i-సి, ii-బి, iii-ఎ, iv-డి
2) i-ఎ, ii-బి, iii-సి, iv-డి
3) i-సి, ii-బి, iii-డి, iv-ఎ
4) i-బి, ii-సి, iii-డి, iv-ఎ

**115. కణ విభజన అనేది జీవకణాల్లో సాధారణంగా జరిగే చర్య. ఒక భాగంలో నియంత్రణ లేకుండా జరిగే కణ విభజన దేనికి దారి తీస్తుంది?**
1. కొత్త అవయవాలు ఏర్పడటానికి
2. పిండం ఏర్పడేందుకు
3. జైగోట్ ఏర్పడటానికి
4. క్యాన్సర్

**116. బ్లూటూత్‌కు, Wi-Fi కి మధ్య ఉన్న తేడా ఏమిటి?**
1. బ్లూ టూత్ 2.4 GH z రేడియో పౌనఃపున్యాన్ని ఉపయోగిస్తుంది. Wi-Fi 2.4 GHz నుంచి 5 GHz వరకు ఉపయోగిస్తుంది
2. బ్లూటూత్‌ను వైర్‌లెస్ లోకల్ ఏరియా నెట్‌వర్క్(W LAN)కు మాత్రమే ఉపయోగిస్తారు Wi-fi ను వైర్‌లెస్ వైడ్ ఏరియా నెట్ వర్క్(w wan)కు ఉపయోగిస్తారు
3. బ్లూటూత్ సాంకేతిక విధానాన్ని ఉపయోగిస్తూ రెండు సాధనాల మధ్య సమాచారాన్ని ప్రసారం చేసినప్పుడు, సాధనాలు పరస్పరం కనిపించే కక్ష్యలో ఉండాలి. అయితే Wi-Fi సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించినప్పుడు సాధనాలు పరస్పరం కనిపించే రేఖలో ఉండాల్సిన పనిలేదు
4. 1, 2 సరైనవి

**117. కింది వాటిలో క్రయోజెనిక్ రాకెట్ ఇంజిన్‌లో వాడే ఇంధనాలు ఏవి?**
1) LO×(-250⁰C) + LH2 (-180⁰C)
2)LO×(200⁰C)+LH2 (180⁰C)
3)LO×(250⁰C)+LH2 (180⁰C)
4) LO×(-180⁰C)+LH2(-250⁰C)

**118. కింది వాటిలో విఫలమైన ఉపగ్రహం ఏది?**
1) GSAT-1 2) GSAT-2
3) GSAT-3 4) GSAT-4

**119. కింది వాటిలో సూపర్ కంప్యూటర్ విషయంలో సరికానిది?**
1. సూపర్ కంప్యూటర్‌ను సీమోర్ క్రే అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు
2. వీటి సామర్థ్యాన్ని ఫ్లాప్స్ అనే పదాల్లో తెలుపుతారు
3. వీటిలో ఒక మైక్రో ప్రాసెసర్ మాత్రమే ఉంటుంది
4. ఇవి పరిమాణంలో చాలా పెద్దగా ఉంటాయి

**120. కింది వాటిలో బెంగళూరులో లేనిది ఏది?**
1) Dept. of space
2) Antrix
3) Physical Research Laboratory 4) ISAC

**121. క్షయవ్యాధి నుంచి రక్షణ కోసం ఏ టీకాను వాడతారు?**
1. బీసీజీ 2. డీపీటీ
3. హెచ్‌ఐబీ 4. టీపీబీ

**122. ఇంటర్నెట్ సమాచార వ్యవస్థలో ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్‌ను ఉపయోగించడానికి కారణం?**
ఎ) తక్కువ వ్యయం
బి) వైరస్ నుంచి ప్రమాదం ఉండదు
సి) అత్యధిక డేటా మోయగలిగే సామర్థ్యం
డి) లైట్ కమ్యూనికేషన్ సిగ్నల్స్ కంటే వేగవంతం
సరైన జవాబును ఎంపిక చేయండి.
1. ఎ 2. ఎ, సి
3. ఎ, బి, డి 4. బి, సి

**123. తమ జీనోమ్‌కు అదనంగా అన్య జన్యువును వ్యక్తీకరించడానికి వాటి డీఎన్ఏ సవరింపబడిన జంతువులను ఏమంటారు?**
1. హైబ్రిడ్ జంతువులు
2. జన్యుపరివర్తిత జంతువులు
3. జన్యువైవిధ్య జంతువులు
4. జన్యులోప జంతువులు

**124. భారతదేశ మొదటి టెరాఫ్లాప్ సూపర్ కంప్యూటర్?**
1. అన్నపూర్ణ 2. పరమ్‌పద్మ
3. అనుపమ్ 4. యువ

**125. పృథ్వి ఎయిర్ డిఫెన్స్ క్షిపణిని ఏ పేరుతో పిలుస్తున్నారు?**
1. వాయువాహన్ 2. బ్రహ్మాస్త్ర
3. ప్రద్యుమ్న 4. రక్షక్

**126. కింది ఏ అంశంలో ముందుగా చొరవ చూపడానికి రాజ్యసభకు అవకాశం ఉంది?**
1. మంత్రి మండలిని రద్దు చేయడం
2. నూతన అఖిల భారత సర్వీసుల ఏర్పాటు
3. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకం
4. ఆర్థిక బిల్లులు

**127. కింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ) లోక్‌సభను సమావేశపరిచేది- రాష్ట్రపతి
బి) లోక్‌సభ కాలపరిమితిని పొడిగించేది -పార్లమెంట్
సి) లోక్‌సభ సమావేశాన్ని తాత్కాలికంగా వాయిదా వేసేది -స్పీకర్
డి) లోక్‌సభ సీట్లు పెంచేది- కేంద్ర ప్రభుత్వం
1. ఎ, బి, డి 2. బి, సి, డి
3. ఎ, సి, డి 4. ఎ, బి, సి

**128. 'లేమ్-డక్' సమావేశం అంటే..?**
1. సాధారణ ఎన్నికల అనంతరం లోక్‌సభ జరిపే మొదటి సమావేశం
2. లోక్‌సభ రద్దు కావడం కంటే ముందు నిర్వహించే చివరి సమావేశం
3. అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే సందర్భంలో లోక్‌సభ జరిపే సమావేశం
4. నూతనంగా ఎన్నికైన సభ నిర్వహించే మొదటి సమావేశానికి ముందు పాత సభ జరిపే చివరి సమావేశం

**129. జాతీయ మానవ హక్కుల చట్టం-1993 ప్రకారం 'జాతీయ మానవ హక్కుల కమిషన్'ను ఏర్పాటు చేసింది?**
1. కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ
2. రాష్ట్రపతి 3. భారత ప్రభుత్వం
4. పార్లమెంట్

**130. కింది వాక్యాలను పరిశీలించండి.**
ఎ. ప్రకరణ 344 ప్రకారం మొదటి అధికార భాషా సంఘం అధ్యక్షుడు - బి.జి.ఖేర్
బి. 52వ రాజ్యాంగ సవరణ ద్వారా 10వ షెడ్యూల్‌ను చేర్చారు
సి. రాజ్యాంగం ప్రకారం మంత్రులందరూ సమానమే
డి. 368 నిబంధన ప్రకారం ప్రవేశికను సవరించవచ్చు
1. ఎ, బి, సి సరైనవి
2. బి, సి, డి సరైనవి
3. ఎ, సి, డి సరైనవి
4. ఎ, బి, సి, డి సరైనవి

**131. కింది వాటిలో సరికాని వ్యాఖ్య ఏది?**
1. భారత రాజ్యాంగం ఐరావతం లాంటిది- హెచ్.వి.కామత్
2. భారత్య రాజ్యాంగాన్ని సర్వసమ్మతి ప్రకారం రూపొందించారు- విన్సెంట్ సైమన్
3. భారత రాజ్యాంగ పరిషత్ న్యాయవాదుల స్వర్గం- ఐవర్ జెన్నింగ్స్
4. అంబేద్కర్ రాజ్యాంగ పితామహుడు, ఆధునిక మనువు -ఎమ్.వి. పైలి

**132. వెనుకబడిన తరగతుల నిర్వచనానికి సంబంధించి కేవలం కులం ఆధారంగా కాకుండా.. సమాజం, విద్యా విషయక పరిస్థితులను కూడా గమనించాలని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెప్పింది?**
1. ఎం.ఆర్. బాలాజీ వర్సెస్ మైసూర్
2. ఇందిరా సహానీ వర్సెస్ కేంద్ర ప్రభుత్వం
3. రామేశ్వర్ ఠాకూర్ వర్సెస్ కేంద్ర ప్రభుత్వం
4. మోహినీ జైన్ వర్సెస్ కర్ణాటక ప్రభుత్వం

**133. బ్లాక్ వ్యవస్థను రద్దు చేయడం, జిల్లా పరిషత్‌కు కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించడం, బ్యూరోక్రసీ పాత్రను తగ్గించడం తదితర సూచనలు చేసిన కమిటీ ఏది?**
1. దంత్‌వాలా కమిటీ
2. అశోక్ మెహతా కమిటీ
3. సి.హెచ్. హనుమంతరావు కమిటీ
4. జి.వి.కె రావ్ కమిటీ

**134. గ్రామ సభకు సంబంధించి కింది వాటిలో సరైన వ్యాఖ్య ఏది?**
1. నిర్ణీత కోరం ఉండదు
2. సంవత్సరానికి కనీసం రెండు పర్యాయాలు సమావేశం కావాలి
3. గ్రామ సభకు సర్పంచ్ లేదా ఉపసర్పంచ్ అధ్యక్షత వహిస్తారు
4. పైవన్నీ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 101. 2 | 102. 4 | 103. 1 | 104. 2 |
| 105. 1 | 106. 1 | 107. 4 | 108. 3 |
| 109. 2 | 110. 2 | 111. 2 | 112. 3 |
| 113. 3 | 114. 3 | 115. 4 | 116. 1 |
| 117. 4 | 118. 4 | 119. 3 | 120. 3 |
| 121. 1 | 122. 3 | 123. 2 | 124. 2 |
| 125. 3 | 126. 2 | 127. 4 | 128. 4 |
| 129. 3 | 130. 4 | 131. 2 | 132. 2 |
| 133. 4 | 134. 4 | | |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్